మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఘన స్వాగతం

కేశ్యాతండాలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావును సన్మానిస్తున్న బీఆర్ఎస్ శేణులు

కొండమల్లేపల్లి, మే 20 : దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు పరామర్శించడానికి వెళ్తున్నా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు మండలంలోని కేశ్యాతండాలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ వరంగల్-నల్లగొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీగా బరిలో నిలిచిన విద్యావేత్త బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావును శాలువాతో సన్మానంచారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గాజుల అంజనేయులు, కేసాని లింగారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, మండల యూవజన అధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్, రమావత్ రమేశ్ నాయక్, రూప్లా నాయక్, రమావత్ దీప్లా నాయక్, రావుల వెంకటయ్య, రమావత్ శ్రీనునాయక్, పెద్దిశెట్టి సత్యం, దాచేపల్లి నరేందర్, వరికుప్పల పాండు, ముడావత్ పాండు నాయక్,తొటపల్లి శ్రీను, జవాహర్‌లాల్, అల్గుల సైదిరెడ్డి, తొటపల్లి వెంకటేశ్, రావుల సత్యనారాయణ, రాజమోని యాదయ్య, వస్కుల శ్రీరాములు, జబ్బు యాదగిరి, బీమానాయక్ పాల్గొన్నారు.

నెల్లిబండ గుట్టపైకి రోడ్డు నిర్మాణం చేపడతాం

● నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : నెల్లిబండ గుట్టపై స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, మే 20 : నెల్లిబండ గుట్టపైకి త్వరలో రోడ్డు నిర్మాణం చేపడతామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హామీనిచ్చారు. యాదవుల ఆరాధ్య దైవం అయిన లింగమంతుల స్వామి జాతరను పురస్కరించుకుని నెల్లిబండ గుట్టపై సోమవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించిన అధికార బృందానికి ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందుఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించారు.

కార్యక్రమంలో టీపీసీసీ మ్యానిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, నాయకులు గంగాధర్‌రావు, యానాల శేఖర్‌రెడ్డి, రాఘవరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ యానాల యాదగిరి రెడ్డి, డైరెక్టర్లు బాతుక లింగస్వామి, ఆడెపు సతీశ్, బోయిళ్ల అశ్విని, గుడుగుంట్ల శివశంకర్, వీరబోయిన అబ్బయ్య పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం విజయవంతం చేయండి

● మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, నోముల భగత్

మిర్యాలగూడ/ హాలియా, మే 20 : నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెం ఎస్‌వీ గార్డెన్‌లో, హాలియాలోని లక్ష్మి నర్సింహా స్వామిగార్డెన్‌లో నిర్వహించే పట్టభద్రుల మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, నోముల భగత్ కుమార్ సోమవారం వేర్వేరుగా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి హాజరుకానున్నట్లు వివరించారు. అలాగే మిర్యాలగూడలో ఉదయం 5.30గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్నింగ్ వాకర్స్‌తో, 6.15గంటలకు ఎన్ఎస్‌పీ క్యాంప్ గ్రౌండ్‌లో మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం ఉంటుందని వివరించారు. సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ పట్టభద్రులు, పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని సూచించారు.

కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

నల్లగొండ, మే 20: నల్లగొండ పట్టణంలో స్థానిక లక్ష్మీ గార్డెన్‌లో మంగళవారం జరగనున్న వరంగల్-నల్లగొండ-ఖమ్మం పట్టభద్రుల నియోజక వర్గ సన్నాహక సమావేశం విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ పట్టణాధ్యక్షుడు అంబటి ప్రణిత్ కోరారు. ఎన్‌జీ కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్వీ పట్టణ ఉపాధ్యక్షుడు పెరిక నవీన్, ప్రధాన కార్యదర్శి కందుల సంపత్, కత్తుల జయచందన్, కట్ట విక్కిరెడ్డి, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం

తిప్పర్తి, మే 20 : మండలంలోని సిలార్‌మియాగూడెం సీతారామాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ యర్రమాద కవితానరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త ఆలయంలో చాలీసా పారాయణం చేయించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

లింకు డాక్యుమెంట్ పోయినది
జెరిపోతుల భాగ్యమ్మ W/o. (లేట్) జెరిపోతుల కనకయ్య, NG Colony, రామగిరి, నల్లగొండ Town & Dist. నివాసికి చెందిన లింకు డాక్యుమెంట్ (No.1131/1960) నల్లగొండ పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నుండి NG కాలనికి బైక్‌పైన ప్రయాణిస్తుండగా పోయినది దొరికినవారు సంప్రదించగలరు. 9985811858.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినది
లోడంగి అచ్చయ్య, S/o.వీరయ్య, హుజూర్‌నగర్ నుండి నేరేడుచర్లకు బస్సులో వస్తుండగా లింకు డాక్యుమెంట్ నెం.1892/2001 పోయినది దొరికినవారు సంప్రదించగలరు. 9912568221.

WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, సర్టిఫికెట్ కాలనీ, నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777636 | తొలుకట్ట : 9182777630

10 జీపీఏ సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన

10జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ హరిచందన

నల్లగొండ, మే 20: ప్రభుత్వ సాంఘిక సంక్షేమ, గిరిజన వసతి గృహాల్లో ఉంటూ పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులను కలెక్టర్ దాసరి హరిచందన సోమవారం అభినందించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విద్యార్థులకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచి గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటూ కష్టపడి చదివి పదిజీపీఏ సాధించడం సంతోషకరమని, వీరిని ఆదర్శంగా తీసుకుని ఇతర విద్యార్థులు సైతం బాగా చదివి మంచి మార్కులు పొందాలని కోరారు. 10జీపీఏ సాధించిన రమావత్ సర్దార్, పాల్వ్ల సహారా(బాలిక), వడ్త్యా అరవింద్, ఎస్సీ సంక్షేమ హాస్టల్లో చదివిన ఇరాపురి అక్షర, చల్లమల పుష్కరిణి, అయేషా అంజుమ్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా కరోనా సమయంలో అకాల మరణం చెందిన మునుగోడు తాసీల్దార్ సునంద పేరు మీద ఆమె భర్త లక్ష్మారెడ్డి 10 జీపీఏసాధించిన ముగ్గురు ఎస్సీ సంక్షేమ విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ. 5 వేల ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ ఉన్నారు.

రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తున్న వ్యక్తులకు రిమాండ్

● వివరాలు వెల్లడించిన ఎస్పీ చందనా దీప్తి

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ చందనా దీప్తి

నీలగిరి, మే 20 : రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తున్న వ్యక్తులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. ఈనెల 17న పెద్దవూర మండలం తెప్పలమడుగు స్టేజీ వద్ద అమ్మ రైస్ మిల్లులో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉన్నట్లు సమాచారం రావడంతో పెద్దవూర పోలీసులు తనిఖీ చేయగా 749 బస్తాల బియ్యం స్వాధీనం చేస్తున్నట్లు తెలిపారు. దాంతో మిల్లు యజమాని మల్లిరెడ్డి రామానుజరెడ్డిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా పలు వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. ఐకేపీ సెంటర్లలో కొనుగోలు చేసిన ధాన్యం రైస్ మిల్లులకు సరఫరా అవుతుంది. ధాన్యం పట్టించి వేర్ హౌస్ కార్పొరేషన్ స్టేజ్-1 గోదాములకు చేరుస్తారు. అక్కడి నుంచి మండల లెవల్ స్టాక్ పాయింట్ నుంచి రేషన్ బియ్యం రేషన్ డీలర్లకు సరఫరా చేస్తారు. ఇలా సరఫరా చేసే లారీ జీపీఎస్ అమరుస్తారు. వాటిని ప్రజలకు పంపిణీ చేస్తారు. కానీ కొందరు రేషన్ డీలర్లు లబ్ధిదారులకు బియ్యం ఇవ్వకుండా, నగదు, ఇతర వస్తువుల ఇచ్చి బియ్యం తమ వద్దే ఉంచుకుని ప్రతినెలా బియ్యం తీసుకోకుండా వాటినే రొటేషన్ చేస్తున్నారు. డీలర్లు మండల లెవల్ స్టాక్ పాయింట్ వద్ద స్టాక్ తీసుకోకుండా నగదు రూపంలో తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకు వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాంలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ బూరుగు శ్రీనివాస్, సూపర్‌వైజర్ పేర్ల శ్రీకాంత్, తూకం వంతెన కంప్యూటర్ ఆపరేటర్ లింగాల మల్లేశ్ కలిసి ఈ తతంగం నడుపుతున్నట్లు చెప్పారు. సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి ఇవ్వకుండా కేవలం రికార్డుల్లో ఇచ్చినట్లు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ఐకేపీ ద్వారా వచ్చిన ధాన్యం ద్వారా వచ్చిన బియ్యాన్ని వేరే బ్యాగుల్లో ప్యాక్ చేసి ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలకు పానీయాల తయారీకి అమ్ముతున్నట్లు వెల్లడించారు. వీరితో పాటు మరో నలుగురు రైస్‌మిల్లుల యజమానులు కుక్కడపు రమేశ్, అకౌంటెంట్ వెంపటి సంతోష్ కుమార్, క్యాషియర్ లింగంపల్లి సైదులు, లారీ డ్రైవర్ ఎడ్ల ఆంజనేయులుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. సమావేశంలో అదనపు ఎస్పీ రాములు నాయక్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

గుర్రంపోడ్,మే 20: మండలంలోని తానేదార్‌పల్లి గ్రామంలో సోమవారం రాత్రి జరిపిన దాడుల్లో 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సివిల్ సప్లయ్ సీఐ గౌస్ తెలిపారు. గ్రామానికి చెందిన గార్లపాటి వెంకటేశ్వర్లు, గార్లపాటి మల్లికార్జున్ కార్డుదారుల నుంచి సేకరించిన బియ్యాను ఒక్కొక్కరి ఇంటి వద్ద 20 క్వింటాళ్ల చొప్పున మొత్తం 40 క్వింటాళ్ల బియ్యం(80 బస్తాలు)స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరు కార్డుదారుల నుంచి కొనుగోలు చేసిన బియ్యం నాంపల్లిలో స్వామి అనే వ్యక్తికి విక్రయిస్తున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి చర్యలకు స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ బి.శివప్రసాద్, నాంపల్లి సివిల్ సప్లయ్ ఆర్ఐ హబీబ్, కానిస్టేబుళ్లు వెంకట్‌రెడ్డి, హామీద్ పాల్గొన్నారు.

చేనేతల సమస్యలు పరిష్కరించాలని వినతి

తాసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న చేనేత కార్మికులు

చండూరు, మే 20: చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు చేనేత కార్మికులు చేనేత పరిరక్షణ సేవా సమితి (సీపీఎస్)అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు, పద్మశాలి సంఘం నాయకులు ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చేనేత త్రిఫ్ట్ ఫండ్, చేనేత మిత్రతో పాటు ఇతర అన్ని పథకాలను కొనసాగించాలని, అదనంగా పథకాలను అమలు చేయాలని కోరారు. అలాగే పని భరోసా కలిపించాలన్నారు. త్రిఫ్ట్ ఫండ్ కు సంబంధించి అవసరమైతే కాలపరిమితి మేరకు ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించి తక్షణమే డబ్బులు విడుదల చేయాలని కోరారు. 60 ఏళ్లు దాటిన వారికి కార్పొరేషన్ ద్వారా 5 లక్షల జీవిత బీమా తక్షణమే వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణాధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య, గౌరవాధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, రావిరాల శ్రీను, చేనేత పరిరక్షణ సేవా సమితి కార్యవర్గం,కార్మికులు కర్నాటి శ్రీనివాసులు, రాపోలు వెంకటేశం, ఎలె శ్రీను, సంగెపు శ్రీను, చెరుపల్లి కృష్ణ, రాపోలు జగదీశ్వర్, చెరుపల్లి వెంకటేశం, రావిరాల సన్నీ, రాఘవేంద్ర, చెరుపల్లి శ్రీను, బొల్ల వెంకటేశం, గానుగు వెంకటేశం పాల్గొన్నారు.

భార్య తలపై కొట్టి హత్య

● తిప్పర్తి మండలం నూకలవారిగూడెంలోఘటన

తిప్పర్తి, మే 20 : తిప్పర్తి గ్రామపంచాయతీ పరిధిలోని నూకలవారిగూడెంలో భార్యను భర్త కర్రతో కొట్టి చంపాడు. ఘటన సోమవారం జరిగింది. తిప్పర్తి ఎస్ఐ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుండెబోయిన నాగరాజుకు గుర్రంపోడ్ మండలం కొప్పోల్ గ్రామానికి చెందిన జ్యోతి(35)తో కొన్నేండ్ల క్రితం వివాహం జరిగింది. అయితే నాగరాజు జ్యోతికి వివాహేతర సంబంధం ఉందని అనుమానించేవాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. జ్యోతి రోజు మాదిరిగా పశువులను మేపడానికి చేనులోకి వెళ్లగా నాగరాజు భార్య పై అనుమానంతో పశువులను మేపే ప్రాంతానికి వెళ్లాడు.

అక్కడ ఇద్దరి మధ్య గొడవ జరగడంతో జ్యోతి తలపై కర్రతో బలంగా కొట్టడంతో గాయమైంది. చికిత్స నిమిత్తం నల్లగొండ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలు తండ్రి బైరగోని స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

వ్యాపారులు ప్యాకేజింగ్ నిబంధనలు పాటించాలి

● జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ

కొండమల్లేపల్లి, మే 20 : వ్యాపారులు విక్రయిస్తే వస్తువులపై మ్యానుఫ్యాక్చరింగ్ అడ్రస్, రిటైల్ ప్రైస్, ప్యాకేజింగ్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ అన్నాను. సోమవారం మండల కేంద్రంలో పలు పెట్రోల్ బంకులు, చికెన్, మటన్ సెంటర్లు, ఫర్టిలైజర్. ఐరన్, సిమెంట్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు ప్యాకింగ్ రూల్స్ ఉల్లంఘించినందుకు 12 కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. పెట్రోల్ బంకుల్లో వినియోగదారుల కోరిక మేరకు 5 లీటర్ల క్యాన్‌తో వారి సమక్షంలో డెలివరీ చెక్ చేసి చూపించాల్సిందిగా సూచించారు.

శిఖం కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని వినతి

మిర్యాలగూడ, మే 20: అడవిదేవులపల్లి గ్రామ పరిధిలోని భాస్కర్‌రావు చెరువు శిఖం కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అడవిదేవులపల్లి సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సూపరిండెంటెంట్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండలాధ్యక్షుడు చెన్నబోయిన సైదయ్య మాట్లాడుతూ భాస్కర్‌రావు చెరువు సర్వే నెం.59లో 136.25 ఎకరాల్లో ఉందని, చెరువు శిఖం భూములను కొందరు కబ్జాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి భాస్కర్‌రావు చెరువు విస్తీర్ణానికి సంబంధించి పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి భూకబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బిల్లకంటి ఆంజనేయులు, నల్లగొడుగు శంకర్ ఉన్నారు.

26 నుంచి మహిషాసుర మర్ధిని అమ్మవారి జాతర

అడవిదేవులపల్లి, మే 20: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కొలువైన మహిషాసురమర్ధిని అమ్మవారి జాతర ఈనెల 26 నుంచి జూన్ 3 వరకు నిర్వహించనున్నారు. 26న బియ్యం కోల, 27న పుట్టాను, 28న పుట్ట బంగారం, 29న జలబిందెలు, 30న శిడిమాను, 31న కుంకుమ బండ్లు, జూన్ 1న దుర్గమ్మ బలి, 2న ఈదమ్మ బలి, 3న దీవెన బండారి కనుల పండువగా చేపట్టనున్నట్లు ఆలయ అర్చకుడు వెల్లటూరి రామ్మోహన్ శర్మ, నాయకులు పొదిళ్ల శ్రీనివాస్ తెలిపారు.

అందుబాటులో సబ్సిడీ జీలుగ విత్తనాలు: ఏఓ

మాడ్గులపల్లి, మే 20: మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రంలో సబ్సిడీ జీలుగ విత్తనాలు అందుబాటులో ఉంటాయని అవసరమైన రైతులు తీసుకోవచ్చని ఏఓ సైదానాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని సోమవారం సందర్శించి మాట్లాడారు. రైతులు నేలను సారవంతం చేసుకోవడానికి పచ్చిరొట్టె విత్తనాలైన జీలుగ, పిల్లి పెసర, జనుము వేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, మే 20 : విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్లను తొలగించేందుకు వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న విద్యుత్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 7 నుంచి 10 గంటల వరకు బస్టాండ్, డాక్టర్స్ కాలనీ, గ్రీన్‌లాండ్ ఆస్పత్రి, గొల్లగూడ, బీటీఎస్, దారుషాఫకాలనీ, ప్రకాశం బజారు, హైదర్‌ఖాన్‌గూడ, రెహమత్‌నగర్,శాంతినగర్ తదితర ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

మిర్యాలగూడలో..

మిర్యాలగూడ : పట్టణంలోని మిర్యాలగూడ ఫీడర్లు జాతీయ రహదారి పక్కన ఉన్న 11కేవీ లైన్ షిఫ్టింగ్ పనుల కోసం మంగళవారం ఉదయం 7 నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈఎస్.వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఎఫ్‌సీఐ, ప్రకాశ్‌నగర్, బాపూజీనగర్ కాలనీల్లో నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఐక్య గురుకులాల కన్వీనర్‌గా లింగస్వామి

చిట్యాల, మే 20 : ఐక్య గురుకులాల రాష్ట్ర కన్వీనర్‌గా గాదెల లింగస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం పీఆర్‌టీయూటీ రాష్ట్ర అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పార్వతీసత్యనారాయణ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురులాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిలుముల బాల్‌రెడ్డి, శంకర్, ఆదిమల్ల మణిరాజు తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రం అందుకుంటున్న లింగస్వామి

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి

● డీఐఈఓ దస్రూ

రామగిరి, మే 20: ఈనెల 24నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని డీఐఈఓ దస్రూ సూచించారు. పరీక్షల నిర్వహణ, విధుల్లో పాల్గొనే చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంట్ అధికారులతో సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ లెక్చరర్స్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 24 నుంచి జూన్ 3 వరకు పరీక్షలు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా ప్రథమ, ద్వితీయ సంవత్సరం రెగ్యులర్, ఒకేషనల్ విభాగంలో 14,655 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు వివరించారు. ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు , ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. పరీక్షల నిర్వహణలో 2 ఫ్లయింగ్, 4 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, 1 డీఈసీ(జిల్లా పరీక్షల కమిటీ)తోపాటు ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద తాగు నీరు, మెడికల్ సిబ్బందితో పాటు పోలీసులు అందుబాటులో ఉండాలని సూచించారు. పరీక్ష జరిగే సమయంలో సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సమావేశంలో డీఈసీ కమిటీ సభ్యులు భానునాయక్, ఇస్మాయిల్, అన్ని పరీక్ష కేంద్రాల సీఎస్‌లు, డీఓ పాల్గొన్నారు.

విద్యార్థులు ఇలా..

- ప్రథమ సంవత్సరం పరీక్షలకు రెగ్యులర్ విభాగంలో 9,371 మంది, ఒకేషన్‌లో విభాగంలో 999మంది ఉన్నారు.
- ద్వితీయ సంవత్సరంలో రెగ్యులర్ విభాగంలో 3,532 మంది, ఒకేషనల్ విభాగంలో 753 మంది ఉన్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో మెరుగైన స్థానంలో నల్లగొండ

● కేంద్రప్రభుత్వ ఉద్యోగులతో కలెక్టర్

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎంసీఎంసీ విధుల గురించి వివరిస్తున్న డీపీఆర్వో వెంకటేశ్వర్లు

నల్లగొండ, మే 20 : ఇంటింటికీ తాగునీటి సరఫరా, పారిశుధ్యం, సెగ్రిగేషన్ షెడ్లనిర్వహణ, ఉపాధి హామీ అమలు వంటి పథకాల అమలులో జిల్లా మెరుగైన స్థానంలో ఉందని కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్‌కి చెందిన 26 మంది అసిస్టెంట్ సెక్షన్ అధికారుల బృందం శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రజల సామాజిక, ఆర్థిక అంశాల అధ్యయన నిమిత్తం జిల్లాకు వచ్చారు. కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో సోమవారం ఆమె వారితో మాట్లాడారు. ప్రతి గ్రామంలో చెత్తను వేరు చేసే షెడ్ల నిర్మాణాన్ని చేపట్టామని, ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి ఊరి బయట సెగ్రిగేషన్ షెడ్ ద్వారా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేస్తున్నట్లు వారికి తెలిపారు. వ్యవసాయంలో భాగంగా విత్తనాల సరఫరా, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, వ్యవసాయ శాఖ ద్వారా అందించే విధానాన్ని వివరించారు. కాగా అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం ఏప్రిల్ 8 నుంచి జూన్ 7 వరకు హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ నిమిత్తం రాగా, జిల్లా లో ప్రజల జీవన పరిస్థితుల అధ్యయనం నిమిత్తం ఈనెల 20 నుంచి 24 వరకు జిల్లాలోని ఎంపిక చేసిన గ్రామాల్లో పర్యటించనున్నారు. నల్లగొండ మండలం అన్నెపర్తి, మిర్యాలగూడ